



EVENING EDITION

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

శుక్రవారం

09-01-2026

పేజీలు: 02


# సెమీస్‌లో నిఖత్



జాతీయ సీనియర్ బాక్సింగ్ టోర్నీలో స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్‌తో పాటు మీనాక్షి హుడా, హితేశ్ గులియా టైటిల్ పోరు చేరువయ్యారు. మహిళల 48-51కిలోల విభాగంలో నిఖత్ జరీన్ 5-0తో లాల్‌చెన్బీ చాను తొంగ్రామ్‌పై అలవోక విజయం సాధించింది. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన నిఖత్..ప్రత్యర్థిపై పవర్‌ఫుల్ పంచ్‌లతో విరుచుకుపడింది. ఈ క్రమంలో టైటిల్‌కు మరింత చేరువైంది. మిగతా క్వార్టర్స్ బౌట్లలో మీనాక్షి 5-0తో కశిష్ మెహతాపై, పవన్ 5-0తో టైసన్‌పై, జాదుమణి 5-0తో నిఖిల్‌పై, సచిన్ 5-0తో కరణ్‌పై, ప్రీతి 5-0తో హర్మీత్‌కౌర్‌పై, సాక్షి 4-1తో పూనమ్‌పై, హితేశ్ 5-0తో తేజస్విపై గెలిచి టోర్నీలో ముందంజ వేశారు.


# గ్లామర్ లుక్‌లో ప్రియాంక మోహన్

అందాల ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటి ప్రస్తుతం వరస సినిమాలో దూసుకెళ్తుంది. తన అద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ప్రియాంక మోహన్ నవంబర్ 20,1995న బెంగళూరులో జన్మించింది. ఈ అమ్మడు తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో గొప్ప బిజినెస్ మ్యాన్.ఇక ఈ చిన్నది నాని సరసన గ్యాంగ్ లీడర్ మూవీతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యింది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన నటన అందంతో అందరి మనసు దోచుకుంది. టాలీవుడ్‌లో వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తున్న ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్, ఈ బ్యూటీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీతో మంచి హిట్ అందుకుంది.ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిస్తూ, ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ మాత్రం సమయం ఉన్నా కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ కట్టిపడేస్తుంది.



# రాజాసాబ్ రివ్యూ

ప్రభాస్ ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ సబ్జెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. మరి ఆ అంచనాలని రాజసాబ్ అందుకుందా? ఈ సంక్రాంతి తొలి విజయం నమోదైయిందా? రివ్యూలో చూద్దాం. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్




పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. ద్వితీయార్ధంలో మారుతి రాసుకున్న అసలు కాన్సెప్ట్ తెరపైకి వస్తుంది. కాకపోతే ఇది ఆడియన్స్ ని కాస్త తికమక పెడుతుంది. కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యూజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహాల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ఎవరెలా చేశారు? ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ఫైట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. హాస్పిటల్ సీన్ లో తన నటన ఎమోషనల్ హత్తుకుంటుంది. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణేష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు. తమన్ నేపథ్య సంగీతం పవర్ ఫుల్ గా వుంది. చాలా చోట్ల ఎమోషన్ ఎలివేట్ చేసింది. కాకపోతే కొన్ని చోట్ల మరీ లౌడ్ అనే ఫీలింగ్ కూడా కలిగిస్తుంది. రాజ్ మహాల్ సెట్ ని గ్రాండ్ గా తీర్చిదిద్దారు. కార్తీక్ పళని కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. విజువల్ ఎఫెక్ట్స్ బావున్నాయి.



# ఓటీటీలోకి వచ్చేసిన అఖండ 2

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ చిత్రం 'అఖండ 2 : తాండవం' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గతంలో వచ్చిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాను దర్శకుడు బోయపాటి శ్రీను డైరెక్ట్ చేయడంతో అదిరిపోయే హైప్ క్రియేట్ అయింది. ఇక కొన్ని కారణాల వల్ల రిలీజ్ డేట్‌కు కాకుండా కాస్త ఆలస్యంగా థియేటర్లలో రిలీజ్ అయింది. అయితే, ఈ సినిమాకు మిక్సడ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర డీసెంట్ రన్ కొనసాగించింది. బాలయ్య నట విశ్వరూపాన్ని అభిమానులు మాత్రం ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా నేటి(జనవరి 9) నుంచి అందుబాటులోకి వచ్చింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. సంయుక్త, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు థమన్ సంగీతం అందించాడు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు.



# యూఎస్‌లో 670 కిలోమీటర్లు రోడ్డుమార్గంలోనే ప్రయాణించిన జైశంకర్

ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా గతేడాది నవంబర్‌లో అమెరికా వ్యాప్తంగా విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. వేలాది విమానాలు రద్దు, ఆలస్యం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే, విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నట్లు తెలిసింది. గతేడాది జైశంకర్ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌తో ద్వైపాక్షిక సమావేశం కోసం న్యూయార్క్ వెళ్లారు. ఆ సమయంలో ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో జై శంకర్ రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సి వచ్చింది. దాదాపు 670 కి.మీలు రోడ్డు మార్గంలోనే ప్రయాణించినట్లు విదేశాంగ శాఖ నివేదిక వెల్లడించింది.

# రాహుల్ గాంధీపై కేటీఆర్ ఫైర్

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ( మనూ ) భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడిని అని చెప్పకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ( మనూ ) విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లాడాలి కానీ వారి భూములు గుంజుకుంటున్న తమ ప్రభుత్వంపై స్పందించకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు.

నిరుద్యోగులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన కేటీఆర్

హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిన్న నిరుద్యోగ విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీ చార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు నిరుద్యోగులను దారుణంగా తిడుతూ.. ఘోరంగా లాఠీ చార్జి చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మనూ విద్యార్థులతో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఇష్టమని చెప్పి ఎందుకు రాహుల్ గాంధీ ఫోజు కొట్టిండని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ఉద్యోగాలేవని నిలదీశారు. రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట ముచ్చట పెట్టి ఉద్యోగాల పేరుతో మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ అంశం పైన స్పందించి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు.

యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం.. మనూ విద్యార్థుల వార్నింగ్

యూనివర్సిటీ భూములను కొల్లగొట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందని మనూ విద్యార్థులు ఆరోపించారు.



భూముల అమ్మకాలపై పోరాటం చేస్తుంటే వేధిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూనివర్సిటీల్లో రియల్ ఎస్టేట్ దందా చేస్తే సహించమని వార్నింగ్ ఇచ్చారు. రాజ్యాంగం పట్టుకుని తిరిగేవాళ్లు విద్యార్థులకు అన్యాయంపై స్పందించరా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్‌తో సమావేశం అనంతరం మనూ విద్యార్థులు మీడియాతో మాట్లాడారు. రేవంత్ సర్కార్ కుట్రలపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఎంపీలందరూ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. మనూ భూములపై అధికారులు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలన్నారు. లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. మనూ వర్సిటీలో జరుగుతున్న కుట్రలపై కేంద్రం స్పందించాలని డిమాండ్ చేశారు.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## బీటెక్ విద్యార్థులకు కేసీఆర్ ఆర్థిక భరోసా

గజ్వేల్ నియోజకవర్గంలోని కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవెల్లి గ్రామానికి చెందిన రైతు చిన్రాజు సత్తయ్య ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మరణించాడు. ఆయన కుమారుడు నవీన్ స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన మరో రైతు పెద్దోళ్ల సాయిలు ప్రమాదవశాత్తూ కొన్ని సంవత్సరాల క్రితం మరణించాడు. ఆయన కుమారుడు అజయ్ కూడా బీటెక్ చదువుతున్నాడు. అయితే తండ్రులు లేకపోవడంతో ఫీజులు చెల్లించడానికి ఇబ్బందిపడుతున్న విషయాన్ని ఆ గ్రామానికి చెందిన కొందరు పార్టీ నాయకులు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన వారిని చేరదీయడంతో పాటు వారి ఇంజనీరింగ్ చదువు పూర్తికాలపు ఫీజులకు సరిపోయే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కష్టపడి మంచిగా చదువుకొని మంచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కేసీఆర్ వారిని దీవించారు. ఏదైనా డబ్బుల సమస్య వస్తే తన దృష్టికి తీసుకురండి అని భరోసా ఇచ్చారు. విద్యుత్ ప్రమాదంలో మరణించిన చిన్రాజు సత్తయ్య కుటుంబానికి సంబంధిత విద్యుత్ శాఖ నుంచి చట్టపరంగా అందే ఆర్థిక తదితర సాయం గురించి పర్యవేక్షించి వారికి న్యాయం జరిగేలా చూడాలని తన వ్యక్తిగత కార్యదర్శి నాగేందర్ రెడ్డిని కేసీఆర్ ఆదేశించారు.

## మైనర్ షూటర్‌పై లైంగికదాడి.. జాతీయ కోచ్‌పై వేటు



మైనర్ షూటర్‌పై లైంగికదాడికి యత్నించాడనే ఆరోపణలతో భారత షూటింగ్ కోచ్ అంకుశ్ భరద్వాజ్‌పై వేటు పడింది. మొహాలీకి చెందిన 17 ఏండ్ల షూటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫరీదాబాద్‌లో అంకుశ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైనట్టు జాతీయ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) ధృవీకరించింది. ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం.. నిరుడు ఆగస్టు నుంచి అంకుశ్ వద్ద శిక్షణ పొందుతున్న బాధిత షూటర్‌ను గత నెలలో నేషనల్ చాంపియన్‌షిప్స్ అని పిలిపించిన అతడు ఆమెపై ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఆమె ఆటతీరును అంచనా వేయాలని పిలిచిన అంకుశ్.. మైనర్‌ను హోటల్ రూమ్‌కు తీసుకెళ్లి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం గురించి బయట ఎవరికైనా చెప్తే ఆమె కెరీర్‌ను నాశనం చేస్తానని బెదిరించాడు. అయితే బాధితురాలు తన తల్లిదండ్రులతో విషయం చెప్పగా వాళ్లు పోలీసులకు అధికారికంగా ఫిర్యాదుచేయడంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో విచారణ పూర్తయ్యేదాకా అంకుశ్‌పై వేటు వేస్తున్నట్టు ఎన్ఆర్ఏఐ తెలిపింది.



## సుల్తానాబాద్‌లో క్షుద్రపూజల కలకల.. భయంలో అన్నదాతలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో క్షుద్రపూజలు నిర్వహిస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. జిల్లేడు, మోతుకు, బొమ్మిడి ఆకులతో తయారు చేసిన విస్తరాకుల్లో పసుపు, కుంకుమలు అద్దిన అన్నం ముద్దలు, నిమ్మకాయలు, కోడిగుడ్లను ఉంచి రోడ్ల కూడళ్ల వద్ద వదిలివేస్తున్నారు. ముఖ్యంగా పంట పొలాలకు వెళ్లే దారిలోనే ఈ ఆవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోవడంతో, ఉదయాన్నే పనులకు వెళ్లే రైతులు వీటిని చూసి తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సాధారణంగా ఆదివారం, గురువారం రాత్రి సమయాల్లో ఈ తరహా పూజలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి దిష్టి తీసి, ఆ పదార్థాలను రహదారుల మీద, పొలాల గట్ల మీద పెడుతున్నట్లు అనుమానిస్తున్నారు. తమ పొలాల వద్ద ఇలాంటి క్షుద్ర శక్తుల ఆవాహనలు చేయడం వల్ల పంటలకు నష్టం వాటిల్లుతుందని లేదా తమకు ఏదైనా కీడు జరుగుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ భయం కారణంగా చాలామంది వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం ఎంతో ముందుకు దూసుకుపోతున్న ప్రస్తుత కాలంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మడం పట్ల మేధావులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలపై జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు స్పందిస్తూ, క్షుద్రపూజల పేరుతో చేసే పనులకు ఎలాంటి శాస్త్రీయ ఆధారం లేదని తేల్చి చెప్పారు. రోడ్లపై ఉంచే నిమ్మకాయలు, కోడిగుడ్ల వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగదని, ప్రజలు అనవసరంగా భయపడి మానసిక ఆందోళన చెందవద్దని వారు హితవు పలుకుతున్నారు. గ్రామాల్లోని అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఇలాంటి మూఢాచారాలకు స్వస్తి పలకాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. అనారోగ్యం ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి తప్ప, ఇలా రోడ్లపై పూజలు చేయడం వల్ల ఫలితం ఉండదని వారు సూచిస్తున్నారు. స్థానిక పోలీసులు, అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి

# సోయా రైతులకు 'నాణ్యత' సెగ..

### కొనుగోలు కేంద్రాల నుంచి వెనక్కి వస్తున్న బస్తాలు




తెలంగాణ రాష్ట్రంలోని సోయాబీన్ సాగు చేసిన రైతులకు ఊహించని కష్టం వచ్చి పడింది. తాము పండించిన పంటను మార్కెట్ యార్డులకు, కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించిన తర్వాత, ఇప్పుడు ఆ గింజల్లో నాణ్యత లేదనే సాకుతో నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. వేలాది క్వింటాళ్ల సోయా బస్తాలను తిరిగి తీసుకెళ్లాలని అధికారులు రైతులకు ఫోన్లు చేసి చెబుతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఇప్పటికే అమ్మకం పూర్తయిందని సంతోషపడుతున్న తరుణంలో, ఇలా వెనక్కి పంపడంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి వంటి జిల్లాల్లో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రవాణా ఖర్చులు భరించి మార్కెట్‌కు తెచ్చిన పంటను మళ్లీ వెనక్కి తీసుకెళ్లడం అంటే రైతులకు అదనపు భారంగా మారుతోంది. గింజల్లో తేమ శాతం ఎక్కువగా ఉందనో లేదా తాలు గింజలు ఉన్నాయనో కారణాలు చెబుతూ అధికారులు బస్తాలను పక్కన పెట్టేయడం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో చర్చనీయాంశమైంది.

ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న సాగు ఖర్చులు, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న రైతులకు ఈ తిరస్కరణ గొడ్డలిపెట్టులా మారింది. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కుతుందని ఆశించిన రైతులకు, ఇప్పుడు అసలు పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నాణ్యత ప్రమాణాల విషయంలో కొంత సడలింపు ఇచ్చి, తమ పంటను కొనుగోలు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అప్పుల ఊబిలో కూరుకుపోతామని వారు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ యంత్రాంగం మరియు పౌర సరఫరాల శాఖ ఈ విషయంలో త్వరితగతిన స్పందించాల్సిన అవసరం ఉంది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను పర్యవేక్షించి, నాణ్యత పరీక్షల పేరుతో వారిని వేధించకుండా చర్యలు తీసుకోవాలి. పంటను వెనక్కి పంపడం కంటే, తక్కువ నాణ్యత ఉన్న గింజలకు కూడా ఒక నిర్ణీత ధరను ఖరారు చేసి కొనుగోలు చేస్తే బాగుంటుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రకటించే భరోసా కోసం వేలాది మంది రైతులు ప్రస్తుతం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## రోడ్డు గుంతల వల్లే ప్రమాదం.. వైరా సమీపంలో ఊడిపోయిన లారీ క్యాబిన్, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



వైరా మండలం పరిధిలోని పాలడుగు గ్రామ సమీపంలో బుధవారం ఒక భీకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మధిర నుండి వైరా వైపు కలప లోడుతో వెళ్తున్న ఒక లారీ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడటంతో ఈ ఘటన జరిగింది. ప్రమాద తీవ్రతకు లారీకి ఉన్న ప్రధాన ఛాసిస్ నుండి డ్రైవర్ కూర్చునే క్యాబిన్ పూర్తిగా విడిపోయి రోడ్డు పక్కన పడిపోవడం అక్కడున్న వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం రహదారిపై ఉన్న ఎత్తుపల్లాలు మరియు భారీ గుంతలేనని స్థానికులు బలంగా ఆరోపిస్తున్నారు. లారీ వేగంగా వెళ్తున్న క్రమంలో రోడ్డుపై ఉన్న అస్తవ్యస్తమైన పరిస్థితుల కారణంగా డ్రైవర్ వాహనాన్ని నియంత్రించలేకపోయారు. దీనివల్ల భారీ బరువుతో ఉన్న లారీ ఒక్కసారిగా కుదుపునకు గురై, సాంకేతిక లోపం తలెత్తి క్యాబిన్ విడిపోయి పక్కకు ఒరిగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు అత్యంత తీవ్రమైన గాయాలయ్యాయి. క్యాబిన్ రోడ్డు పక్కన పడిపోవడంతో లోపల చిక్కుకున్న డ్రైవర్‌ను స్థానికులు ఎంతో శ్రమించి బయటకు తీశారు. రక్తపు మడుగులో ఉన్న అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో, వెంటనే సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం డ్రైవర్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలడుగు గ్రామ పరిసర ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారడం వల్లే వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ఆస్కార్ రేసులో 4 భారతీయ చిత్రాలు: 'కాంతార', 'తన్వీ ది గ్రేట్'

సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ — చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ'.

# క్వార్టర్స్‌కు సింధు





మలేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో తెలుగమ్మాయి పీవీ సింధు క్వార్టర్స్‌కు చేరింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ఆమెతో పాటు పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి ద్వయం సైతం క్వార్టర్స్‌కు ప్రవేశించింది. ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు.. 21-8, 21-13తో 8వ సీడ్ మియాజాకి (జపాన్)ను చిత్తుచేసింది. సాత్విక్, చిరాగ్.. 21-18, 21-12తో ప్రపంచ 17వ నెంబర్ జోడీ అరిఫ్, రాయ్ కింగ్ (మలేషియా)ను ఓడించింది. కానీ పురుషుల సింగిల్స్‌లో భారత కథ ముగిసింది.



## తిలక్‌కు సర్జరీ

మరో నెలరోజుల్లో మొదలుకానున్న టీ20 ప్రపంచకప్‌నకు ముందు భారత జట్టుకు ఎదురుదెబ్బ. ఇటీవల నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ తిలక్ వర్మ అనారోగ్యానికి గురవడంతో హుటాహుటిన అతడికి శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా రాజ్‌కోట్‌లో ఉండగా వృషణాల్లో తీవ్రమైన నొప్పి రావడంతో అతడిని దగ్గర్లోనే ఉన్న దవాఖానాకు తరలించి వైద్య పరీక్షలు చేయించగా డాక్టర్లు అతడికి సర్జరీ అవసరమని తేల్చడంతో బీసీసీఐ అందుకు సమ్మతించింది.



# ఏం అందం రా బాబూ

టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ మరోసారి అందాల జాతర చేసి స్పెషల్ గా అట్రాక్ట్ చేసింది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోస్ వైరల్ అవుతున్నాయి.రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన పెళ్లి సందD సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన శ్రీలీల.. క్రమంగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ అయిపోయింది. తొలి సినిమాతోనే కుర్రకారు మనసు దోచేసి తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారిపోయింది ఈ కన్నడ సోయగం.తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకున్న ఈ భామ డేట్స్ కోసం దర్శక నిర్మాతలు క్యూ కట్టే పరిస్థితి నెలకొంది. చూస్తుండగానే శ్రీలీల రేంజ్ ఎక్కడికో వెళ్ళిపోయింది. ఒక్కసారిగా టాలీవుడ్ లో శ్రీలీల ట్రెండ్ మొదలైంది. తన అందచలతో కుర్రాళ్ళ హృదయాలు కొల్లగొట్టి.. నాలుగు రాళ్లు వెనకేసుకుంది శ్రీలీల. రెండో సినిమాలో రవితేజకు జంటగా నటించి సక్సెస్ అందుకుంది. రవితేజ- శ్రీలీల జంటగా వచ్చిన ధమాకా మూవీ మంచి విజయం సాధించింది.ఇదే అదునుగా తన పాపులారిటీ మరింత పెంచుకునేలా సోషల్ మీడియాలో అందాల రచ్చ చేస్తోంది.